RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 350 పేజీలు - 08 ఆదివారం 09 నవంబర్ 2025

## రేవంత్ రెడ్డికి జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు





**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆ దేవుడు మీకు ఆయురారోగ్యాలు, సంతోషం ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, మహమ్మద్ అజారుద్దీన్, బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, డాక్టర్ లక్ష్మణ్, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, డీఎంకే నాయకురాలు కనిమొళి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష

**తొలి అక్షరం/తిరుపతి నవంబర్ 08:-** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె మిగతా2లో...

## ఈసీ ఏకపక్షంగా వ్యవహారిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయితె చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8:** దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ మిగతా2లో...

## నాలుగు వందే భారత్ రైళ్లను జాతికి అంకితం చేసిన ప్రధాని..



**తొలి అక్షరం/వారణాసి, నవంబర్ 08:-** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాలుగు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. వారణాసి రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని.. సెమీ హైస్పీడ్ రైళ్లను జాతికి అంకితం చేశారు. మూడు రైళ్లను మిగతా2లో...

## ఆట మొదలు పెడతా.. తడాఖా చూపిస్తా...

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8:** కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో మిగతా2లో...



## ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

- కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం
- ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు
- అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక
- అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష



**తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 08:-** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" మిగతా2లో...

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి
- కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 08:-** ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర మిగతా2లో...



## రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

- రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 08:-** రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మహర్దశ ప ట్టనుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. వీటి నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ.60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు మిగతా2లో...



## రేవంత్ సభలకు జనం కరువు

- కొడంగల్ నుంచి జనాలను రప్పిస్తున్నారు
- జూబ్లీహిల్స్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 08:-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కల్చి వాత పెట్టబోతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీహిల్స్ ప్రజలు రావడం లేదని తన సొంత నియోజక వర్గం కొడంగల్ నుంచి జనాలను ఇక్కడికి రేవంత్ రెడ్డి తరలిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ. 2, 500 ఇస్తామన్నారని.. అవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు రూ. 2,500 రావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడని వివరించారు.శనివారం సాయంత్రం షేక్ పేట అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. మిగతా2లో...

## జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

ప్రకటన జారీచేసిన కమిషనర్ సజ్జన్నార్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 08:-** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఆదివారం సాయంత్రం నుంచి పోలింగ్ జరుగనున్న మంగళవారం సాయంత్రం వరకు అమల్లో ఉంటాయి.ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ మంగళవాం సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లోకి వస్తాయి. అలాగే తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హోటళ్లు, రెస్టారంట్‌లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. మిగతా2లో...

## ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

- బీహార్ ప్రచారంలో ప్రియాంక

**తొలి అక్షరం/పాట్నా, నవంబర్ 08:-** రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అంటూ దుయ్యబట్టారు.

మిగతా2లో...



# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు.పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# నాలుగు వందే భారత్ రైళ్లను జాతికి అంకితం చేసిన ప్రధాని..

(మొదటి పేజీ తరువాయి)

వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కొత్త రైళ్లు లక్నో-సహరన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, వారణాసి-ఖజురహో, బెంగళూరు-ఎర్నాకుళం మధ్య రాకపోకలు సాగించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. అందరికీ ప్రత్యేక అనుభవాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రయత్నంగా పేర్కొన్నారు. కాశీలో ఆరోగ్య సేవలు నిరంతరం పెరుగుతున్నాయన్నారు. పది పదకొండేళ్ల కిందట ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే చికిత్స పొందడం కష్టంగా ఉండేదని.. ప్రజలకు ఒకే ఒక ఆప్షన్ ఉండేది అదే బీహెచ్‌యూ మాత్రమేనన్నారు.రాత్రంతా నిలబడినా బెడ్ పొందలేకపోయారని.. క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్య వచ్చినా చికిత్స పొందేందుకు ఇబ్బందులుపడేవారన్నారు. కాశీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం మహామన క్యాన్సర్ ఆసుపత్రితో సహా అనేక ఆసుపత్రులు నిర్మించిందన్నారు. భారత్‌ల శతాబ్దాలుగా తీర్థయాత్రను దేశ చైతన్యానికి మాధ్యమంగా పిలుస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. ఈ తీర్థయాత్రలు కేవలం దేవుని దర్శనానికి మార్గం మాత్రమే కాదని.. భారతదేశ ఆత్మను కలిపే పవిత్ర సంప్రదాయమన్నారు.ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర వంటి లెక్కలేనన్ని తీర్థయాత్రలు మన ఆధ్యాత్మిక కేంద్రాలున్నాయని.. నేడు ఈ పవిత్ర స్థలాలను వందే భారత్ నెట్‌వర్క్‌తో అనుసంధానిస్తున్నప్పుడు, ఓ విధంగా భారతదేశ సంస్కృతి, విశ్వాసం, అభివృద్ధిని అనుసంధానించే పని కూడా జరిగిందన్నారు. భారతదేశ వారసత్వ నగరాలను దేశ అభివృద్ధికి చిహ్నంగా మార్చే దిశగా ఇది ఒక కీలకమైన అడుగని.. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం వనరులను మెరుగుపరిచేందుకు.. ఈ రైళ్లు దానిలో ఒక మైలురాయిగా మారబోతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు నేడు తర్వాతి తరం భారతీయ రైల్వేలకు పునాది వేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. వందే భారత్ అనేది భారతీయుల కోసం, భారతీయులచే.. భారతీయుల కోసం తయారు చేయబడిన రైలని.. ప్రతి భారతీయుడు గర్వపడుతున్నారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# ఆట మొదలు పెడతా..తడాఖా చూపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చూపిస్తానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదల గూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఎవరు ఎవరికి బ్రదర్స్ అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకే తాము బ్రదర్స్ అని చెప్పుకొచ్చారు. మునుగోడులో భారత సైనికులను చైనా సైనికులు కొట్టారని కేసీఆర్ అంటే.. జూబ్లీహిల్స్‌లో భారత సైనికులను ముడ్డి మీద తన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని... అసలు పాకిస్థాన్ ఉగ్రవాదులను భారతదేశం ఏం చేసిందో ప్రపంచం అంతా లైవ్‌లో చూసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ ? విజయవాడ హైవే విస్తరణకు రూ.10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి రూ.36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని.. ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు ? శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ? అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు.ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు

# ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# రాష్ట్రంలో పెరుగుతున్నా చలితీవ్రత

## • ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 08:-** రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్‌ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాగా, ఈ నెల 9న మరింత తకువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది.

# రేవంత్ సభలకు జనం కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. దురదృష్టం కొద్ది మీరంతా అమితంగా ఇష్టపడి గెలిపించుకున్న మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారన్నారు. మగదిక్కు లేని ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడిందని స్పష్టం చేశారు. గోపీనాథ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సతీమణి సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. అలాంటి వేళ బాధతో.. దు:ఖంతో ఉన్న ఆడబిడ్డ సునీతను కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతమ్మను అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు ఆయన సూచించారు. గోపీనాథ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు, బస్తీ వాసులకు అండగా నిలిచారని చెప్పారు. నియోజక వర్గం నుంచి ఎదురీతకు లేడీ నిలుచుంటే అటు వైపు రౌడీ నిలబడ్డారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎవరు గెలవాలి? లేడీనా? రౌడీనా? అంటూ నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీ కష్టాలు.. మీ సమస్యల పరిష్కరించేందుకు సునీతమ్మతోపాటు మేమంతా మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా బస్తీ వాసులకు హరీశ్ రావు హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**● పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 8:** ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి అప్రమత్తం చేశారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందమూరి నగర్, తీగల సత్యనారాయణ కాలనీ, జగన్ కాలనీ, సిగ్నల్ కాలనీ, ధర్మన్న కాలనీల సైకిల్ పై తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడుతూ వారితో మమేకమై ప్రజలు సైబర్, వెహికల్ దొంగలు ఉదయం పూట మహిళలు ఊడ్చే సమయంలో, మెడలో పుస్తెలతాడులు తెంపుకొని వెళుతున్నారు, కాబట్టి మహిళలకు తగు జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. కొన్ని చోట్లలో నందమూరి నగర్, ధర్మన్న కాలనీలో, కాలనీవాసులతో మాట్లాడి త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటుకు, ప్రజలు సహకారం ఉంటే తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# చంద్రుగొండ రేషన్ షాపులో నిత్యవసర సరుకుల బ్యాగులు పంపిణీ చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలోని రేషన్ షాప్ లో నిత్యవసర సరుకులు పంపిణీ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గార్ల ఫోటోలతో కూడిన బ్యాగులను పంపిణీ చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కి నరేష్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బోనగిరి శివ, రాళ్ల బండి కిషోర్, ఎర్ర విజేందర్, అనుముల సోమిరెడ్డి, బత్తిని శ్రీధర్, ఛిద్రబోయిన సారయ్య, వడ్డే ముత్తిలింగం, తిప్పని కోటేశ్వర్, దాసరి సతీష్, మంచాల యోగే శ్వర్, బాకీ కరుణాకర్,దాసరి రమేష్, దాసరి సాంబయ్య, సిరిబొమ్మల అశోక్ కంకణాల మహేందర్, కంకణాల అజయ్, బాకీ మహేష్, బక్కి రాజేందర్, బత్తుల ఎల్ల స్వామి,మాంకాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమేది ఎప్పుడు..?

**● ఏళ్లు గడుస్తున్న పట్టించుకోరా...!**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 8:** ప్రజా సమస్యలు పరిష్కారమేది ఎప్పుడు అని భారత కమ్యూనిస్టు పార్టీ పురపాలక సంఘ మాజీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాలకులను, అధికారులను ప్రశ్నించారు. పురపాలక సంఘ పరిధిలోని గోపాలపురం లో నెలకొన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం నిజాం చెరువు వద్ద సిపిఐ మహబూబాబాద్ బృందం ఆధ్వర్యంలో స్థానిక మత్స్య కార్మికులు ,గోపాలపురం వాసులతో కలిసి ఆందోళన నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం గోపాలపురం ఎలా ఉందో ఇప్పటికీ అలాగే ఉన్నదని అభివృద్ధి ఏమాత్రం జరగలేదని అన్నారు. మహబూబాబాద్ మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన మున్సిపాలిటీ నుండి జిల్లా కేంద్రం అయినా గోపాలపురం మాత్రం అభివృద్ధి శూన్యం అని అన్నారు. గోపాలపురం నుండి బస్టాండ్ కేంద్రం కి వచ్చే నిజాం చెరువు కట్ట పైన వెంటనే రోడ్డు నిర్మించాలని, గతంలో విడుదలైన నిధులను పూర్తిగా దుర్వినియోగం చేసి కట్టపై రోడ్డును నిర్మించలేదని, నిజాం చెరువు అలుగుపైన నాచు వలన ఎంతోమంది జారీ క్రిందపడి, తీవ్ర గాయాలు అయ్యాయని, కొందరు ప్రాణాపాయ స్థితి నుండి కూడా బయటపడ్డారని వెంటనే అలుగుపై మినీ బ్రిడ్జి నిర్మించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. వెంటనే నిజాం చెరువు కట్టపై స్ట్రీట్ లైట్లు, గోపాలపురంలో మిషన్ భగీరథ నీరు, సైడు కాలువలు, స్ట్రీట్ లైట్లు వెంటనే ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజల కష్టాలు తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్ కుమార్, గోపాలపురం శాఖ కార్యదర్శి పులిగుజ్జ ఐలయ్య, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, బాదావత్ బాలాజీ ,సాయి ,పెద్ది వెంకటేష్ ,బోస్, ముత్యం కృష్ణ, కోల వెంకన్న, పెసరి నవీన్, దొంతరబోయిన అనిల్, గాదర మహేష్ ,కొప్పు పవన్, కొప్పు ఉప్పలయ్య, సూరమ్మ ,సమ్మక్క, భయమంగమ్మ, బత్యం సుగుణ, మల్లం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో జరిగే సదర్ సమ్మేళనానికి నాయకులను ఆహ్వానించిన యాదవ సంఘం నాయకులు

**● 9వ'తేదీ నందిగామ కేంద్రంలో జరిగే సదర్ సమ్మేళనానికి ఆహ్వానం**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలో సదర్ శ్రీను (కేశమోని శ్రీనివాస్ యాదవ్)ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 9న యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమానికి షాద్ నగర్ తాలూకా యాదవ సంఘం నాయకులను ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమానికి షాద్ నగర్ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులను కేశమోని రామచందర్ యాదవ్, కేశమోని అంజయ్య యాదవ్,డాక్టర్ రవి కుమార్ యాదవ్, నడి కూడ అశోక్ యాదవ్,దాసరి శ్రీకాంత్ యాదవ్,గోదా మారుతి యాదవ్ లు కలిసి శాలువాతో సన్మానించి సదర్ లో పాల్గొనాలని ఆహ్వానించారు.



# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిలుగా స్థానిక మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్ విచ్చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాటి శ్రీనివాస్,లావుడ్యా తిరుమల్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్స్ తాల్లూరి నర్సింహా స్వామి, బొమ్మేరాబోయిన రమేష్ యాదవ్, రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్,గంధం సుధాకర్,కక్కెర్ల నాగయ్య,ఇదునూరి ప్రభాకర్,బత్తుల సుబ్బారెడ్డి,సంగని వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, దుర్గాల అశోక్,రామరాపు రాము,లావుద్య రమేష్, అప్పలరావుపేట్ మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్, వడ్డే యాకంబ్రం, ఇటికలా సంజీవ,బానోత్ బాలాజీ, వడ్డే సంతోష్, తదితరులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 8:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి వాగ్య నాయక్ తండా కాంగ్రెస్ నాయకుడు భూక్యా చిట్టి బాబు కి ఇటీవల కాలు కి ప్రమాదవశత్తు గాయం కాగా వారి ఇంటి కి వెళ్లి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి,వారి వెంట నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, బండారుపెల్లి శ్రీనివాస్ రావు, లావుడ్యా రమేష్,భూక్యా వెంకన్న,బోడ అనిల్,బోడ శ్రీరామ్,భూక్యా తిరునల్, గుగులోత్ రవి,లావుద్య జవహర్ లాల్,భూక్యా రవి, భూక్యా రమేష్,బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్తీకమాసం సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

**● ముఖ్య అతిథిగా షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్**

**● ఈరోజు ఆలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** కార్తీక మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. ఈరోజు ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం . ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, గజవాడ నరసింహులు, టిఆర్ఎస్ నాయకులు నందకిషోర్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఓగు కిషోర్, శ్రీనివాస్ గౌడ్,అమరలింగేశ్వర ప్రవీణ్, బిక్కు మల్ల శ్రీనివాస్ దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, పోకల శేఖర్ దంపతులు, వెంకట్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్, శ్రీధర్, భరత్, మహావీర్,మనోహర్, రాజు,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, వెంకటేష్ గుప్తా, తాడిశెట్టి ప్రకాష్,గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 8:**పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల .రేవంత్ రెడ్డి 55వ జన్మదినం సందర్భంగా సుభాష్ సెంటర్లో కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్ బొడ్డు సాలయ్య మీర్జా బషీర్ బేగ్ పూస బాల నరసయ్య పెద్దగోని వెంకటేష్ గర్దాస్ సురేష్ జిల్లా వెంకటేశం రాయిని రమేష్ కొత్తపెల్లి అబ్రహం కుమార్ కోట సుధాకర్ ఆముద లక్ష్మణ్ అప్పం లక్ష్మీ నర్సు మోటే మారయ్య మొహమ్మద్ అకరం మోటే రమేష్ రాపుల్ రాజశేఖర్ మీర్జా ఖదీర్ బేగ్ కొమ్ము వెంకటేష్ కెసుదాస్ వెంకటేశం పల్లపు రవి చింతల కృష్ణ మొహమ్మద్ కరీం మహమ్మద్ అజార్ గాదే అంజి బుర్రి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# రేషన్ కార్డుదారులకు ఉచిత రేషన్ సంచుల పంపిణీ



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 8:** మండలంలోని తూర్పు తాండ గ్రామంలో శనివారం డీలర్ వెంకన్న ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దారులకు పం పిణీ చేసిన సంచులను అందించారు.డీలర్ వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వము రేషన్ దారులకు ప్రతినెల ఇస్తున్నా బియ్యం కు రేషన్ సంచులను అందించడం హర్షనీయమన్నారు. ఇకనుంచి మండలంలోని ప్రతి రేషన్ కార్డుదారులకు ఉచితంగా ప్రభుత్వము సంచులను అందించనున్నట్లు పేర్కొన్నారు.

# మండలానికి 11 ధాన్యం కొనుగోలు సెంటర్లు మంజూరు



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 8:** దంతాలపల్లి మండలంలోని 18 జిపిఎఫ్ గాను 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సీఈఓ వెంకన్న పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తూర్పు తండ గ్రామానికి ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేశామన్నారు మిగతా పది సెంటర్లు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇకనుంచి రైతులు దళారులకు విక్రయం చేయకుండా ధాన్యమును నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. మండలంలోని ప్రతి ధాన్యం కొనుగోలు సెంటర్ వద్ద నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# సమాజంలో స్నేహబంధం గొప్పది





**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 8:** సమాజంలో స్నేహ బంధానికి ప్రత్యేక ఉందని డాక్టర్ మారెల్లి సురేష్ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహమంటే సమాజ సేవలో కీలకపాత్ర పోషించడం అన్నారు ఈ కార్యక్రమంలో స్నేహితులు కాలు నాయక్. శ్రీనివాస్. సోమన్న జుంకీలాల్ తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు పట్టణ కన్వీనర్‌గా కుమ్మరికుంట్ల ఎన్నిక

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 8:** సిఐటియు పట్టణ కన్వీనర్‌గా కుమ్మరికుంట్ల నాగన్న తిరిగి ఎన్నికయ్యారు.శనివారం సిఐటియు పట్టణ మహాసభ జరగగా మూడో సారి సిఐటియు పట్టణ కన్వీనర్ గా కుమ్మరికుంట్ల నాగన్న ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కుమ్మరికుంట్ల నాగన్న ఎన్నిక పట్ల పలువురు కార్మిక నాయకులు, కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ పార్టీ నాయకులు గత కొన్నేళ్లుగా వివిధ రకాల కార్మికుల కోసం కష్ట జీవుల కోసం నిరంతరం శ్రమిస్తూ పట్టణంలో కార్మికుల తలలో నాలుకలాగా ఇమిడిపోయిన కార్మిక నాయకుడికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



# మల్లపురం గ్రామంపై కక్ష వీడాలి

**యువతకు ఉపాధి మరియు యాదాద్రి టెండర్లు బహిరంగంగా వేయడానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకరించాలి: కర్రె చంద్రశేఖర్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగంగా మల్లాపురం గ్రామం యాదగిరిగుట్ట మండల రెవెన్యూ పరిధి 64 సర్వేనెంబర్ నుండి మట్టిని యాదాద్రి పునర్నిర్మాణంకై ఉపయోగించారు.భూమిలో మట్టి కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాము.అలాగే ప్రస్తుతం దేవస్థానంలో యాదగిరిగుట్ట స్థానికంగా ఉన్నవారే ఉద్యోగాలతో లబ్ధి పొందుతున్నారు.దయచేసి యాదగిరిగుట్ట పునర్నిర్మాణంలో భాగస్వాములై ఉన్న యువతకు ఉపాధి కల్పించకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారు.కొండపైన షాపుల టెండర్లలో 40 సంవత్సరాల నుండి యాదగిరిగుట్ట పట్టణ ప్రజల షాపులు మాత్రమే వ్యాపార లబ్ధి పొందుతున్నారు.కాబట్టి మల్లాపురం యువత ఉపాధి కోసం బహిరంగంగా టెండర్లు, మరియు ఉద్యోగ కల్పనకై మల్లాపురం తన దత్తత గ్రామం అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని సమస్యను పరిష్కారం చేయాలని మల్లపురం నిరుద్యోగ యువత పక్షాన నుండి డిమాండ్ చేస్తున్నాం అంటున్న కర్రె చంద్రశేఖర్.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట మండలం లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి నాయకులు,మహిళలు,ఒకరికొకరు తినిపించుకొని రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, మహిళా మండల్ పార్టీ అధ్యక్షురాలు గుండె రాణి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అబ్దిజాకు చార్టర్డ్ అకౌంటెంట్" పలితాలలో రాణించడం పట్ల సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 08:** షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సోమ రాఘవేందర్, స్వప్న దంపతుల ప్రధమ కుమార్తె "అబ్దిజాకు చార్టర్డ్ అకౌంటెంట్" పలితాలలో సిఏ ఉత్తీర్ణురాలు కావడంతో పలువురు ఆమెను సత్కరించారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన అబ్జిజాకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇందులో మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి మిత్ర బృందం డిస్కో శ్రీనివాస్, వెంకటేష్, చింతలపల్లి నరసింహారెడ్డి, సోమ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో మరింత అద్భుతమైన రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షిస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నేటి సమాజంలో యువతీ యువకులు చదువుల్లో రాణించడం గొప్ప విషయం అని ఇది అందరికీ ఆదర్శం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు సోమ రాఘవేందర్ స్వప్న దంపతులను కూడా అభినందించారు.

# రేవంత్ రెడ్డి బర్త్‌డే వేళ వాచ్‌మెన్ ఆగయ్య సన్మానం! గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్లు పంపిణీ

**మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా వేడుక**

**రోగులకు పండ్లు, పట్టువస్త్రాలు - మానవత్వం ప్రతిధ్వనించిన కాంగ్రెస్ సేవా కార్యక్రమం**

**"ప్రజాసేవే మా పండుగ, రేవంత్ మా ప్రేరణ" అంటూ ఉత్సాహంగా కార్యకర్తలు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లికుదురు మండలంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు కేవలం పుట్టినరోజు సంబరాలు కాకుండా ప్రజా సేవా పండుగగా మారాయి. ప్రజల పట్ల అంకితభావంతో, సేవా తపనతో కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు.మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి, నెల్లికుదురు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారికి సుదీర్ఘ ఆయుష్షు, ప్రజా శ్రేయస్సు కలగాలని కోరుతూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.తరువాత మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగుల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే తమకు నిజమైన ఆనందమని నాయకులు తెలిపారు. అదే సమయంలో ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ నైట్ వాచ్‌మన్ ఆగయ్య గారికి పట్టువస్త్రాలు అందజేసి సన్మానించారు. శ్రమకు గౌరవం తెలిపిన అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.ఈ సేవా కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నపురపు యాకయ్య, నాయిని శ్రీపాల్ రెడ్డి, వలబోజు వెంకటేశ్వర్లు, మంద రవి, గోగుల మల్లయ్య, పులి వెంకన్న, పెరుమాండ్ల జగన్ బాబు, గడ్డం అరుణ్ కుమార్, ఆకుల నర్సయ్య, వెన్నం క్రాంతి రెడ్డి, ఆకుల కొమురయ్య, జి రవి, కృష్ణ, వెంకటేష్, అనిల్, లింగ్య, వర్రే అశోక్, హెచ్చు రవి, హెచ్చు అలివేలు, ప్రశాంత్, ఆఫ్రోజ్, జిలకర యాలాద్రి, బాలాజీ నాయక్, కిషన్ నాయక్, మయ్యు, వెంకన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





**తొలి అక్షరం:వలిగొండ, నవంబర్, 08:** సీఎం రేవంత్ రెడ్డి మూసి అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణం, భీమలింగేశ్వర అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోనందుకు.... నిరసన కార్యక్రమం చేపట్టిన మండల అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ గారు..భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి గారు తన పుట్టినరోజు పురస్కరించుకొని మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగేశ్వర స్వామిని దర్శించుకుని భీమలింగేశ్వర స్వామి అభివృద్ధికి, మూసి ప్రక్షాళకు, మూసి వంతెన ఎత్తు పెంచుట గురించి హ మీ ఇచ్చి ఇప్పటివరకు సంవత్సరం గడిచిన ఎలాంటి పనులు ప్రారంభించినందుకు గాను బిజెపి మండల శాఖ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్ గారు, మరియు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ గారు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ గత ఏడాది తన పుట్టినరోజు సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామానికి విచ్చేసి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ఏడాది గడిచిన ఆ హామీలకు అతిగతి లేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి భీమలింగేశ్వర స్వామి ఇచ్చిన హామీలను కలలో కనిపించి నెరవేర్చే విధంగా తగిన బుద్ధి చెప్పాలని భీమ లింగేశ్వర స్వామికి పాలాభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తక్షణమే హామీలను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్త ఉద్యమానికి కార్య రూపం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ , భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, కందుల తానేష గౌడ్, రామ నర్సు, మాజీ ఉప సర్పంచ్ మత్స్యగిరి, వివిధ మండలాల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సదానందం గౌడ్, రవీందర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్, నాగరాజు, వెంకటేశం, రంజిత్ రెడ్డి, మహేష్, మత్స్యగిరి,నరేందర్‌రెడ్డి,శశికాంత్,సైదుల్‌రెడ్డి,మహేందర్,శ్రీనివాస్,నరసింహ,రమేష్, దానయ్య, సందీప్‌వివిధ మండలాల,గ్రామాలనాయకులు,మహిళలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మా రేవంతుడిని చల్లగా దీవించు హనుమా..!

**● ఆంజనేయుడికి "శంకరుడి" వేడుకోలు ● పరిగి రోడ్డులో హనుమాన్ దేవాలయంలో సీఎం జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** మా నాయకుడు తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అండదండ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని చల్లగా చూడాలని ఆయురారోగ్యాలతో వందేళ్లపాటు వర్ధిల్లాలని స్వామివారి కరుణాకటాక్షాలు ఆయనపై ప్రసరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆంజనేయ స్వామిని వేడుకున్నారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పరిగి రోడ్డు లో గల ప్రముఖ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట ప్రత్యేక అర్చన చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు పదికాలాలపాటు ఆరోగ్యంగా జీవించాలని ఆ స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యల కృష్ణ రెడ్డి, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, గ్రంధాలయం చైర్మెన్ మధన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనుర్ బస్వం, మంగులాల్ నాయక్, జాకరం చంద్ర శేఖర్ , కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ, కాంగ్రెస్ మహిళ నేత రజిత, గంగన్నగూడ దామోదర్ రెడ్డి, యెన్నం శ్రీధర్ రెడ్డి , దంగు శ్రీనివాస్ యాదవ్, చేగురి రాజేందర్ రెడ్డి,త్రిప్పిశెట్టి కర్ణకర్, మధవులు యాదవ్ ,కొమ్ము కృష్ణ,జాంగారి రవి, ముభరక్ , మల్లేష్ గౌడ్, బచ్చలి నరేష్, ఖదీర్, మాణిక్యం, జెపి జయ ప్రకాష్, దిలీప్ కుమార్, నెహ్రూ నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, సింగపాగ అనిల్, బాలు నాయక్, గణేష్ నాయక్,కత్తి చంద్రశేఖర్ అప్పు,శివ రాములు, జగన్మోహన్ రెడ్డి,మల్లేష్,సాజిద్, శర్ఫుద్ధిన్, శశి నాయక్, బర్మలి జంగయ్య, గంగాన మోని సత్యయ్య, బాల గంగాధర్, జెట్ట మహేందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లోంచి పుట్టిన నాయకుడు రేవంత్ రెడ్డి

**షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 08:** ప్రజల కష్టాల నుంచి పుట్టిన గొప్ప నాయకుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు లభించారని ఆయనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ అన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకొని సయ్యద్ సాదిక్ ఆయనకు మీడియా పరంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పటిష్టమైన ప్రజాస్వామ్యం.. ప్రజల హక్కులకు రక్షణ.. సామాజిక న్యాయం.. సమాన అవకాశాలు.. ఆధునిక అభివృద్ధి.. వీటిని ఈ దేశ ప్రజలకు అందించాలన్న గొప్ప నిర్ణయంతో ముందుకు సాగుతున్న దేశాధినేత రాహుల్ గాంధీకి అండగా సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఈ జన్మదినం నుండి ఇంకా ముందుకు సాగాలని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సయ్యద్ సాదిక్ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తరపున లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున సంయుక్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు సయ్యద్ సాదిక్ తెలిపారు.

# రహమత్ నగర్ డివిజన్లో ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున రహమత్ నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడప గడపకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, యాదగిరిగుట్ట దేవస్థానం మాజీ ధర్మకర్త పెలిమేల్లి శ్రీధర్ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్,సయ్యద్ సలీం, పాపగారి రాజిరెడ్డి,పసుపునుటి మురళి,శ్రీరామ్ మూర్తి ,మాజీ కౌన్సిలర్ హరీష్ ,ములుగు నరసింహ,కొన్నె సంజీవ,రామ్ చందర్, గుండ్లపల్లి శ్రీరామ్, రజినీకాంత్,లకణ్ భాయ్,జమాల్ బాయ్, మోత్కుపల్లి నవీన్,వడ్డరి గణేష్,దుర్గయ్య,రాజు,పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఏలే చెంద్రశేఖర్






**తొలి అక్షరం/వలిగొండ, నవంబర్, 08:** జూబ్లీహిల్స్ లోని రెహమత్ నగరంలో, బిజెపి రాష్ట్ర నాయకులు, ఏల చంద్రశేఖర్, డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, బిజెపి గెలుపు కోసం, నిరంతరం శ్రమిస్తూ, కార్యకర్తలో ఆత్మస్థైర్యం నింపుకుంటూ లంకలపల్లి దీపక్ రెడ్డి, బిజెపి గెలుపుతో, రాష్ట్రమంతా గెలిపే దిశగా అడుగులు వేస్తుందని, ఆయన ఈ సందర్భంగా, ఎన్నికల ప్రచారం చేశారు.

# దుబ్బ రూప మరణం చాలా బాధాకరం : దైద రవీందర్

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ దుబ్బ రూప మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆలేరులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలతో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి,ఎగ్గిడి యాదగిరి,ఎగ్గిడి శ్రీశైలం,కర్ణాకర్ రెడ్డి,బాల్దే రాములు,చింతకింది మురళి, సత్యం,పిక్క శ్రీను,మెరుగు శ్రీధర్, జటా సిద్దులు,కూల్లా నరసింహులు,కల్వకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్,అంగిడి ఆంజనేయులు,ఆలేటి పాండు, వట్టిపల్లి శీను,కాజా కుమార్,ఎండి షబ్బీర్,బరిగె శ్రీనివాస్,శివ, గడ్డమీద సాయినాథ్,మొరిగాడి రాము, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు బోయ అంజయ్యకి నివాళు లర్పించిన ప్రజల మనిషి రాజన్న



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో రాజీవ్ స్మారక భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు బోయ అంజయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బత్తుల విప్లవ్, సుర్వి నరసింహ,భార్గవ్,తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్మారక భవన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, భార్గవ్ ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శనివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర ఎమ్మెల్యేలతో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో జరిగిన ఓ ప్రైవేట్ ఫంక్షన్లో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ముఖ్యమంత్రికి విషెస్ తెలిపారు.



# పేరెంట్స్ శక్తితో విద్యార్థుల స్వప్నాలు సాకారం సాధ్యం

**● ఇండియన్ హైట్స్ పాఠశాలలో పేరెంట్స్ సమావేశం ● ఇండియన్ హైట్స్ పాఠశాలలో (నరుటూరింగ్ డ్రీమ్స్ త్రు పేరెంటల్ పవర్) కార్యక్రమం**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్లోని ఇండియన్ హైట్స్ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను చాటి చెప్పేలా(నరుటూరింగ్ డ్రీమ్స్ త్రు పేరెంటల్ పవర్)పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయణి ఆధ్వర్యం వహించగా డైరెక్టర్లు మహేష్, జగదీశ్వర్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ మరియు బిహేవియర్ స్కిల్స్ కోచ్ సుధీర్ సంద్ర తల్లిదండ్రులకు విద్యార్థుల మానసికాభివృద్ధి, ఆత్మవిశ్వాసం మరియు సానుకూల ఆలోచనల ప్రాధాన్యం గురించి వివరించారు. వారు మాట్లాడుతూ... గురువులు జ్ఞానదాతలు మాత్రమే కాదు. జీవన శిల్పులు. పాఠ్యాంశాలు నేర్పడం కాకుండా, పిల్లల మనసులో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సృజనాత్మకత నింపడం వారి ధర్మం. బలహీనతలను గుర్తించి బలాలను పెంచుతారు. తల్లిదండ్రులతో సమాన బాధ్యత పంచుకుంటారు. ఇంట్లో తల్లిదండ్రులు ప్రేమతో మార్గదర్శకులైతే, పాఠశాలలో గురువులు శిస్తుతో, సానుకూలతతో దిశానిర్దేశం చేస్తారు. ఈ రెండు శక్తుల సమ్మేళనంలోనే విద్యార్థి సమగ్ర వికాసం సాకారమవుతుంది. గురువులు పిల్లల్లో కలలు నాటుతారు, పెంచుతారు, నిజం చేస్తారు. ఒక మంచి గురువు ఒక విద్యార్థిని మాత్రమే కాదు. మంచి పౌరుడిని,నాయకుడిని,సమాజ సేవకుడిని తీర్చిదిద్దుతాడు. పిల్లలకు మొబైల్స్కు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్తపడాలి. మొబైల్స్ వాడకంలో అధిక సమయం కేటాయించడం వారి దృష్టి, జ్ఞాపకశక్తి, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తల్లిదండ్రులు మొబైల్స్ను పిల్లలకు దూరంగా ఉంచి, వారికి సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. అదే సమయంలో సుధీర్ తల్లిదండ్రులకు ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా వ్యవహరించాలని, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి ఎదుగుదల కోసం ప్రణాళికాబద్ధంగా నడిపించాలని సూచించారు. పిల్లలపై ఒత్తిడి కాకుండా, ప్రోత్సాహం చూపించండి. చిన్న విజయాలను కూడా గుర్తించి ప్రశంసించండి. అది వారి జీవిత దిశను మార్చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఎక్సలెన్స్, ఫన్ లెర్నింగ్ టెక్నిక్స్, కెరీర్ గైడెన్స్, గోల్ సెట్టింగ్, మోటివేషన్, క్రియేటివ్ థింకింగ్ వంటి అంశాలపై సవివరంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయణి మాట్లాడుతూ...ఇండియన్ హైట్స్లో విద్యార్థుల విద్యతో పాటు విలువల పెంపు కూడా మా ప్రధాన లక్ష్యం. తల్లిదండ్రుల భాగస్వామ్యం ద్వారా పిల్లలలో నైపుణ్యాలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ విశ్వేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ హైట్స్ పాఠశాల విద్యతో విలువలు, క్రమశిక్షణతో భవిష్యత్తు నిర్మాణానికి ఆలయ మని యాజమాన్యం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, మోటివేషన్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్లో మోడల్ బస్టాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సహకారంతో రూ. 30 లక్షలతో 15 బస్స్టాప్ల ఏర్పాటు**

**కేకే కృష్ణను అభినందించిన ఎమ్మెల్యే శంకర్**

**సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బస్ స్టాప్ల ఏర్పాటు సంతోషం**






**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** స్వార్థం వీడి ప్రతి ఒక్కరు.. సమాజానికి ఉపయోగపడే పనులు చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని కొందుర్గు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే కృష్ణ ఆర్థిక సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 30 లక్షలతో 15 బస్సు స్టాప్ లను ఏర్పాటు చేసేందుకు శ్రీకరం చుట్టారు. ఈ సందర్భంగా పరిగి రోడ్డులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా పార్టీ నాయకులను ఆహ్వానించి వారి సమక్షంలో బస్సు స్టాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కేకే కృష్ణ గొప్ప మనసుతో ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం అది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని అమలులోకి తేవడం చాలా సంతోషకరమని అన్నారు. కేకే కృష్ణ గత 15 ఏళ్లుగా తనతో రాజకీయ ప్రయాణం చేస్తున్నారని ఒక దళిత బిడ్డగా ఎంతో ఉన్నతికి చేరుకొని కష్టపడి పని చేస్తూ మంచి పేరు సంపాదిస్తున్నారని అన్నారు. చేసిన మేలు మరువకుండా ఎంతోకొంత తనకు తన కుటుంబానికి సహకరిస్తానని చెప్పిన కేకే కృష్ణకు తాను మంచి దిశా నిర్దేశం చేసి తన స్వార్థానికి కాకుండా సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించడంతో అతను వెంటనే దాదాపు 30 లక్షల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా 15 బస్సు స్టాపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పుట్టుకతోనే ఎవరు గొప్పవారు కాదని కష్టపడి పనిచేసి సమాజంలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమాజంలో తాము సంపాదించే గొప్ప పేరు ప్రక్షాతులే ముఖ్యమని డబ్బు ముఖ్యం కాదని అన్నారు. బస్సుల కోసం ప్రజలు ఎంతో ఎండనక వాననక ఎదురుచూస్తూ ఉంటారని వారి కోసం కొంత నీడ కల్పించిన కేకే కృష్ణ లాంటివారు ఈ సమాజానికి ఎంతో గొప్ప మేలు చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కేకే కృష్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న అంటే అభిమానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎంతో గౌరవం అని అందుకే ఈ ప్రత్యేక దినాన ముఖ్యమంత్రి పేరిట బస్ స్టాప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని నూతన బస్సు స్టాప్ లో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే శంకర్ సహకారం మరువలేనిదని కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, అగ్గనూరు బస్వం, కేకే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, చంద్రశేఖర్, కరుణాకర్, చెంది తిరుపతిరెడ్డి, మాధవులు, సయ్యద్ ఖదీర్, మంగులాల్ నాయక్, రాజు నాయక్, జాంగారి రవి, మనపాటి ప్రదీప్ కుమార్ లింగారెడ్డి గూడా అశోక్ పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను ఔరా అనిపించిన టాగూర్ ఉన్నత పాఠశాల




**● టాగూర్ ఉన్నత పాఠశాల రంగరాయ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహణ ● ఎన్సిసి క్యాడెట్ల మార్చ్ ఫాస్ట్ తో ప్రారంభమైన వేడుకలు ● వివిధ ప్రదర్శనలు చేసిన పలు తరగతులకు చెందిన విద్యార్థులు ● ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మనోహర్, పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్ ● ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ సందర్శకుల నుండి గొప్ప ప్రశంసలు ● దాదాపు 175 వినూత్న వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రదర్శించిన విద్యార్థులు ● విద్యార్థుల శాస్త్రీయ ఆలోచన సృజనాత్మకత మరియు సాంస్కృతి ఐక్యతను పెంపొందించడం ముఖ్య ఉద్దేశం**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** ఈ విద్యార్థుల ప్రతిభ చూస్తే ఔరా అనాల్సిందే...రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని టాగూర్ ఉన్నత పాఠశాలలోని శ్రీ రంగరాయ ఆడిటోరియంలో శనివారం ఘనంగా సైన్స్ వేర్ వేడుకలు నిర్వహించారు. పిల్లలు చూడడానికి చిన్నగా ఉన్నా కూడా వాళ్ళ మేధాశక్తితో ఎన్నో అద్భుతాలను సృష్టిస్తారు. చిన్నతనంలో పిల్లలకు ఉండే ఐక్యు లెవెల్ సాధారణంగా పెద్దవారికంటే ఎక్కువగానే ఉంటుంది. ఏదైనా చూశారంటే చాలు దాని ఇట్టే పసిగట్టేంత చురుకుదనం వాళ్ళల్లో ఎక్కువగా ఉంటుంది. అలాంటి పిల్లలకు కాస్త ప్రోత్సాహం అందిస్తే చాలు అన్నిటిలో సత్తా చాటుతూ అద్భుత ప్రతిభను కనబరుస్తారు. ఇలాంటిదే నిజంచేస్తూ టాగూర్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచారు. విద్యార్థుల శాస్త్రీయ ఆలోచన సృజనాత్మకత మరియు సాంస్కృతిక ఐక్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మనోహర్ మరియు షాద్ నగర్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు స్వామి, చైర్మన్ రాజేంద్రప్రసాద్,వంశీ,ప్రిన్సిపల్ అంజలి మెహంతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానపిపాసను పెంచేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు విభిన్నమైన శాస్త్రీయ మోడళ్లను ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన సూచించారు. అయితే ఈ కార్యక్రమంలో ముందుగా టాగూర్ ఉన్నత పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు ఆపరేషన్ సింధూరిలో భాగమైన రఫెల్ యుద్ధ విమాన ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా వీక్షకుల మన్నలను పొందారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో తమ శాస్త్రీయ ప్రయోగాలను ప్రదర్శించగా, ఉపాధ్యాయులు వారికి మార్గదర్శకత్వం అందించారు. ఈ వేడుకలు విద్యార్థులకు కొత్త ఆలోచనలను ప్రేరేపించాయని, భవిష్యత్తులో మరిన్ని విజ్ఞానవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తామని యాజమాన్యం తెలిపింది. చివరగా, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టాగూర్ ఉన్నత పాఠశాల మేనేజ్మెంట్ ప్రత్యేక సహాయ సహకారాన్ని అందించింది ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో కరుణాకర్ గౌడ్, నరేష్, సంతోష్, శ్రీనివాస్, పద్మావతి, జరీనా, మాధవి లత, రేష్మ, మమత, అనుపమ, ఇందిరా, విజయలక్ష్మి, మరియు విద్యార్థులు బైరమోని కార్తికేయ, రిత్విక్ గౌడ్, తాత్విక్, రోహిత్, హరిదీప్, అఖిల్, హన్ష్, కిరణ్ దత్తు, యాకృత్, ప్రణవ్, సాయిరాం, శ్రీ చరణ్, వేద, ఇషిత, సంస్కృతి, లహరి, హాస్య, అక్షిత, శ్రీ నైత్రిక, గీతిక, మరియు పిల్లల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబుల్ కేశవాపురం వివాదానికి తెర కుమ్మరుల ఆనందం

**• పోలీసులు, పెద్దల సమక్షంలో అన్ని కులాల ఐక్య ప్రకటన**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 08:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టిఆర్కేఎస్)అధ్యక్షులు నడికుడి జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశంల ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జనగాం జిల్లా ఓబుల్ కేశవాపురం గ్రామంలో ఇటీవల కుమ్మరులపై జరిగిన కుల బహిష్కరణ వివాదం నేడు అధికారుల సమక్షంలో సఖ్యంగా పరిష్కారమైంది. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, మరియు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నేతల సమక్షంలో చర్చలు జరిగి అవగాహన ఏర్పడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ "ఎస్సీ, ఎస్టీ, ఓసీ, బీసీ కులాలందరం ఐక్యతతో కలిసి జీవిస్తాం. ఇకపై ఎవరి మధ్యా విభేదాలు ఉండవు. గ్రామం అభివృద్ధి దిశగా అందరం కలిసి ముందుకు సాగుతాం" అని తెలిపారు. ఈ సమావేశంలో జనగాం పోలీస్ స్టేషన్ అధికారులు, గ్రామ పెద్దలు, సమక్షంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ ప్రియమైన గ్రామ పెద్దలారా, అధికారులు, మీడియా మిత్రులారా, గ్రామ ప్రజలందరికీ నా వందనాలు. ఓబుల్ కేశవాపురం గ్రామంలో ఇటీవల ఏర్పడిన కుమ్మరులపై కుల బహిష్కరణ వివాదం నేడు శాంతియుతంగా పరిష్కారమవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుకు వచ్చిన గ్రామ పెద్దలకు,పోలీసు అధికారులకు, గ్రామ ప్రజలందరికీ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు యాదాద్రి భువనగిరి కమిటీ సభ్యులందరికీ తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన సమాజం అనేది అన్ని కులాల, అన్ని వర్గాల కలయికతో ఏర్పడింది. ఎస్సీ,ఎస్టీ, ఓసీ, బీసీ అన్న తేడాలు లేకుండా మనమంతా ఒకటే కుటుంబం. ఎవరికీ అన్యాయం జరగకూడదు. ఎవరు వెనుకబడకూడదు. ఇకపై మన గ్రామంలో



ఐక్యత, సౌభ్రాతృత్వం,శాంతి కొనసాగుతూ ఉండాలని మనం అందరం కలసి కృషి చేయాలి అని అన్నారు. మన పిల్లలు చదువులో, ఉద్యోగాలలో,అభివృద్ధిలో ముందుకు రావాలని మనం అందరం ఆశిద్దాం. సమస్యలు వస్తే మనం చర్చల ద్వారా పరిష్కరించుకుందాం విభేదాలతో కాదు, సమసమాజ భావనతో ముందుకు సాగుదాం అని అన్నారు. ఇవాళ మన గ్రామం ఇచ్చిన సందేశం "ఐక్యతే శక్తి" ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆదర్శంగా నిలుస్తుంది. మరొక్కసారి ఈ పరిష్కారానికి కృషి చేసిన జనగాం పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, మరియు మన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మన అందరం కలసి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుదాం అని కోరుకుంటున్నాను. జై తెలంగాణ! జై కుమ్మర సంఘం! కుమర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇచ్చారు. సమాజంలో శాంతి,ఐక్యత కొనసాగించాలని నాయకులు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సమస్య పరిష్కారానికి సహకరించిన పోలీసు అధికారులు మరియు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టిఆర్కేఎస్) ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి నిమ్మలూరు శ్రీనివాస్, రాష్ట్ర ఉద్యోగ విభాగం అధ్యక్షులు శ్యాం కుమార్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ తాడూరి వెంకటేశం,గౌరవ సలహాదారు పోరండ్ల లింగయ్య, ఉపాధ్యక్షులు గంగాధారి పరమేశ్, ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం,యువత విభాగం అధ్యక్షుడు జివిలికపల్లి వెంకటేష్, రాజకీయ విభాగం అధ్యక్షుడు మారుపాక బిక్షపతి, ఆరూరి బాల నరసయ్య,ఆలేరు మండల అధ్యక్షులు గంగాధర్ సుధీర్, భువనగిరి మండలాధ్యక్షులు సిలివేరి నరసింహ, ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షులు కొత్తపల్లి గోవర్ధన్,యాదగిరి గుట్ట మండల కో కన్వీనర్ గంగాధర్ సాగర్, జనగాం జిల్లా అధ్యక్షులు ఏషాల అశోక్, ఏలూరు బిక్షపతి టౌన్ అధ్యక్షులు, జివిలికపల్లి నరహరి,జనగాం జిల్లా ఉద్యోగ విభాగం అధ్యక్షులుతోపాటు ఓబుల్ కేశవాపురం గ్రామ పెద్దమనుషులు కొడిపాక యాదగిరి, కొడిపాక మల్లయ్య, కొడిపాక అనిల్, వృత్తిదారుడు కట్కూరి శంకరయ్య ,కొడిపాక చంద్రయ్య,ఓబుల్ కేశవాపురం గ్రామ కులస్తులు ,పెద్దలు అందరూ పాల్గొని, ఐకమత్యంతో ఉంటామని ప్రమాణం చేశారు.

---

## నిజాంపేట్ - జై గణేష్ మహారాజ్ ఆశీస్సులతో వినాయక అభిషేకం, హెూమం ఘనంగా

**• అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుకలు • భక్తుల నినాదాలతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 8:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని అభయ ఆంజనేయ స్వామి గుడిలో శనివారము రోజున జై గణేష్ మహారాజ్ ఆశీస్సులతో సామూహిక వినాయక అభిషేకం, హెూమం అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి "గణపతి బప్పా మోర్యా" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. వేదమంత్రాల నడుమ పవన్ స్వామి ఆచారపూర్వకంగా అభిషేకం, హెూమం నిర్వహించగా, భక్తులు భక్తి పరవశంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మహాప్రసాద వితరణ జరిగింది.

---

## తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ నూతన సంఘం ఆవిర్భావం

**తొలి అక్షరం/హనుమకొండ:** తెలంగాణ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సంక్షేమం, వృత్తిపరమైన స్థిరత్వం కోసం (టీజీ.టీమ్స్) తెలంగాణ టీచర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మోడల్ స్కూల్స్ అనే నూతన సంఘం శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా ఆవిర్భవించింది. తెలంగాణ మోడల్ స్కూల్ ను స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయడం, మరియు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లించబడే విధానాన్ని అమలు చేయాలి అనేవి సంఘం ప్రధాన లక్ష్యాల తో ఈ సంఘం ఆవిర్భవించింది. అనంతరం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కిరణ్ మాట్లాడుతూ... ఈ నూతన సంఘం ఏర్పాటు మోడల్ స్కూల్స్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థకు మోడల్ స్కూల్స్ ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ, ఉపాధ్యాయుల సేవా నిబంధనలు ఇంకా సమగ్రంగా లేవని, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులను సాధారణ పాఠశాల ఉపాధ్యాయులతో సమానంగా గుర్తించి, మోడల్ స్కూల్స్ సొసైటీని రద్దుచేసి స్కూల్ ఎడ్యుకేషన్




విభాగంలో విలీనం చేయడం అత్యవసరమని, 010 అమలు అనేది మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలికంగా నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కారమనీ పేర్కొన్నారు. అదేవిధంగా 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించి, మోడల్ స్కూల్స్ ను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయడం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ కు గెజిటెడ్ హెూదా కల్పించడం, తదుపరి పదోన్నతి అవకాశం కల్పిస్తూ, ఖాళీగా ఉన్న పోస్టులలో పిజిటిలకు ప్రిన్సిపాల్స్ గా, టీజీటీలకు పీజీటీలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి, మిగిలిన ఖాళీలకు నూతన నోటిఫికేషన్ విడుదల చేసి నియమాకం చేపట్టాలన్నారు. మోడల్ స్కూల్స్ ప్రారంభించిన ఈ 12 సంవత్సరాల కాలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 40 మందిపైగా మరణించడం జరిగిందని, ఆ కుటుంబాలకు వెంటనే కారుణ్య నియమాకాలుచేపట్టి వారి కుటుంబాలకు డెత్ గ్రాడ్యుటిగానీ ఫ్యామిలీ పెన్షన్ వంటి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్నారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వలేదు. వెంటనే ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని,పరిపాలనా సౌలభ్యం కొరకు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులను దశలవారీగా నియమించడం జరిగిందనీ, రెండవ దశలో నియమించబడిన ఉపాధ్యాయులు పిఆర్సి ఫిట్మెంట్ కోల్పోయారు. కావున గౌరవ హైకోర్టు ఆదేశాల అనుసారంగా వారికి నోషనల్ బెనిఫిట్ కల్పించాలి. ఔట్సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్, మరియు ఒకేషనల్ టీచర్స్ వేతనాలు రెగ్యులర్గా చెల్లించాలనే లక్ష్యాలతో నూతన సంఘం టీజీ టీమ్స్ రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వృత్తిపరమైన హక్కులు, స్థిరమైన వేతన విధానం, మరియు సంక్షేమ కార్యక్రమాల సాధన కోసం సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా. కట్కూరి మహేందర్, ఉపాధ్యక్షుడు గోపగాని విక్రమ్, కోశాధికారి ఎడ్ల రమేష్, శ్రీధర్ రెడ్డి, భాష బోయిన గంగరాజు, రామగిరి రాజు, రేణికుంట్ల శ్యామ్ కుమార్, శశి కుమారి కళ్యాణ్ సింగ్, అన్వర్ పాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## నగరం నడిబొడ్డున మురికి కుంట

**• భూగర్భ జలాలు కలుషితమవుతున్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు**

**• అధికార యంత్రాంగ సమన్వయ లోపం**




**తొలి అక్షరం/హనుమకొండ:** హనుమకొండలోని బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో రహమత్ నగర్ స్థానిక ప్రజలు మాట్లాడుతూ...వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62 డివిజన్లోని సోమిడి విష్ణుపురి మీదుగా వచ్చే డ్రైనేజీ నీరు రహమత్ నగర్ ను అనుకొని ఉన్న ఎఫ్ సి ఐ గోదాము గుండా గత 50 సంవత్సరముల నుండి ప్రవహించేది రెండు సంవత్సరాల క్రితం ఎఫ్ సి ఐ వారు ఔట్లెట్ మూసివేయగా ఆ మురుగు నీరు అంతా ఎఫ్ సి ఐ ని ఆనుకొని ఉన్న దాదాపు రెండు ఎకరాల ఖాళీ స్థలంలో,పక్కన గల ఆదర్శ మోటార్స్ గోదాంలలో నీరు నిలిచిపోవడం వలన కాలనీలోని భూగర్భ జలాలు కలుషితమై విపరీతమైన దుర్వాసనతో దోమల వల్ల డెంగ్యూ కలుషిత జలాల వినియోగం వల్ల టైఫాయిడ్ వంటి అనేక విష జ్వరాలు ప్రబలుతున్నాయని పలుమార్లు స్థానిక కార్పొరేటర్ కు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే గత మే నెలలో 17వ తేదీన నిర్వహించిన సమస్యలు ఉంటే సంప్రదించండి అనే కార్యక్రమంలో కాలనీ ప్రజలమైన మేము నేరుగా శాసనసభ్యునితో ముఖాముఖి మాట్లాడడం జరిగింది అప్పుడు రెండు రోజులలో సమస్యకు పరిష్కారం చూపిస్తానని చెప్పి రెండు నెలలు గడిచిన సమస్యను పరిష్కారం చేయలేదంటే ఎమ్మెల్యే చిత్తశుద్ధిని గమనించవచ్చని కాలనీ ప్రజలు వాపోయారు. అయినప్పటికిని ఎమ్మెల్యే పై ఒత్తిడి తీసుకువచ్చి నగర కమిషనర్ కు నూతన డ్రైనేజీ కోసం దరఖాస్తు పెట్టిస్తే జాయింట్ నగర కమిషనర్ హెల్త్ ఆఫీసర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు కాలువని సందర్శించి పరిష్కారం చేస్తామని చెప్పి రెండు నెలలుగా వస్తున్న మూసివేసిన ఔట్లెట్ను రీఓపెన్ చేయకపోగా నూతన డ్రైనేజీని నిర్మించడం లేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో గమనించాలని చెప్పుకొచ్చారు. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు కలుషితమైన నీటిని వినియోగంలోకి తీసుకోవడం వల్ల అనేక చర్మ వ్యాధులు దుర్వాసన వల్ల శ్వాస సంబంధమైన వ్యాధులు విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం మేలుకొని సత్వరమే సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు అలా చేయని పక్షంలో ప్రభుత్వంపై వివిధ రూపాలలో నిరసన తెలియజేయడానికి కాలనీవాసులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాబుమియా రాజేష్ హైదర్ అంకుసలి ముంతాజ్ సత్యనారాయణ కాజా రఘు సారంగపాణి స్వరూప కవిత రాంబాబు ఖలీల్ సిరాజ్ రహీముద్దీన్ రజాక్ సత్తార్ సర్వర్ గులా మోయిన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

---

## సోషల్ వెల్ఫేర్ విద్యార్థులే అన్ని రంగాల్లో రాణించాలి: ములుగు సిఐ సురేష్



**- క్రీడల్లో పాల్గొన్న వారందరూ విజేతలే**

**- జాకారంలో గురుకులంలో క్రీడా సంబరాలు**

**- గెలుపొందిన వారికి మెమెంటోలు అందజేత**



**తొలి అక్షరం/ములుగు నవంబర్ 08 :** సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ములుగు సీఐ సురేష్ అన్నారు. జాకారంలో జరిగిన కాళేశ్వరం జోన్ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలు ఘనంగా ముగిసాయి. . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జాకారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా ములుగు సిఐ సురేష్ హాజరై మాట్లాడారు. క్రీడల్లో పాల్గొన్న వారందరూ విజేత లేనని గెలుపు ఓటములు సహజమన్నారు. డిప్యూటీ సెక్రెటరీ స్పోర్ట్స్ ఆఫీసర్ రూత్ మణి భూపాలపల్లి డిసిఓ బిక్షపతి ఆసిఫాబాద్ జిల్లా డిసిఓ యాదగిరి ములుగు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ శ్రీనాథ్ రజని నర్మదా భాయి హాజరయ్యారు. దాదాపు 935 మంది క్రీడాకారులు వివిధ రకాల క్రీడలలో పాల్గొనడం జరిగింది గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 మంథని విజేతగా నిలిచింది అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్షిప్ జాకారం విజేతగా నిలిచింది అథ్లెటిక్స్ విభాగంలో ఓరల్ ఛాంపియన్షిప్ అండర్ 14 కాసిపేట అండర్ 17 కాస్పేట్ అండర్ 19 జైపూర్ గెలుచుకున్నాయి. రూరల్ ఛాంపియన్షిప్ ఇండివిజువల్ విభాగంలో మధు కాసిపేట్ ఎం రంజిత్ ఎటునాగారం కే సాత్విక్ జైపూర్ కైవసం చేసుకున్నారుఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి ప్రభాకర్ సురేష్ బాబు శ్రీను సుధాకర్ పిడి వెంకటరెడ్డి పి ఈ టి చంద్రమౌళి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్ స్టాఫ్ సెక్రెటరీ యాదగిరి రామచంద్రం రజిని బ్రహ్మచారి సంపత్ ఆనంద్ మమత పుల్లయ్య దయానంద్ ముఖేష్ శ్రీనివాస్ డాక్టర్ రాములు సదయ్య ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపినీ చేశారు. ములుగు గర్ల్స్ హెల్త్ ఆఫీసర్, ఏటూరు నాగారం హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారూ. కాగా ఆర్ వెంకటేశ్వర్లు మమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు నాణ్యమైన భోజనం అందించారు.

---

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి రేవంత్ రెడ్డి

**• కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 8:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఉర్దూ మదర్సాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ముస్లిం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా 56వ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొంటూ ఉర్దూ పాఠశాలలోనీ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధర్మారపు మహేందర్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పని ట్రాఫిక్ తిప్పలు

**● ఇరుకు రోడ్లు అవస్థలు పడుతున్న వాహనదారులు మరియు పాదచారులు ● రోడ్డుకి ఇరువైపులా అస్తవ్యస్తంగా వాహనాలు పార్క్ చేసిన ద్విచక్ర వాహనదారులు ● అభివృద్ధికి నోచుకోని రామన్నపేట**




**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గంగా ఉండి నాడు అభివృద్ధికి దూరం నేడు స్వరాష్ట్రమైన 12 సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధికి ఆమడ దూరంలో రామన్నపేట మండల కేంద్రం, రామన్నపేట నుండి అమ్మనబోలుకు వెళ్లే దారిలో ఇరుకైన రోడ్లతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉన్న వాటికి సంబంధించి వెడల్పైన రోడ్డు లేక అనేక అవస్థలు పడుతున్న వాహనదారులు రామన్నపేట మండలంలో సోమవారం రోజు సంత నడుస్తుంది ఆరోజు ట్రాఫిక్ జాంతో అవస్థలు పడుతూ ఎన్నో ఇబ్బందులకు గురైతున్న రామన్నపేట మండల ప్రజలు ఇప్పటికైనా రోడ్డునూరు వేల్పు చేసి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్న రామన్నపేట మండల ప్రజలు

# కష్టపడి చదవండి – కలల్ని నిజం చేసుకోండి

**● విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగాలకు బద్రత ఉండదు**

**● జనసేనపార్టీ నేత డా దాసరి రవిశంకర్**

**● చక్రాయపేట కె.జి.బి.వి పర్యవేక్షించిన రవిశంకర్**

**తొలి అక్షరం/చక్రాయిపేట నవంబర్ 08:–** కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలతో పాటు తమ కలల్ని నిజం చేసుకోవాలని జనసేన పార్టీ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు.చక్రాయపేట మండల పరిధిలోని స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయం (కేజీబీవి)ను శనివారం ఉదయం ఆయన పర్యవేక్షించారు.అందులో భాగంగా విద్యార్థుల యొక్క సౌకర్యాలు మరియు వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తాత్కాలిక ఇన్ చార్జి అమృతను అడగగా..ఆమె 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు 250 మంది విద్యార్థులు ఉన్నారని.అక్కడ కంప్యూటర్ ఆపరేటర్,అకౌంటెంట్, ఏ.ఎన్.ఎం ల అవసరం ఉన్నదని...త్రాగునీటికి ఇప్పుడుండే ఆర్.ఓ మిషన్ సరిపోవడం లేదని ఇంకొకటి కొత్తది కావాలని..రాత్రి పూట పరిసరాల్లో విష పురుగులు సంచరిస్తున్నందున విద్యాలయం చుట్టూ సోలార్ బల్బులు బిగించాలని,చీకటి స్టడీ అవర్స్ లో కరెంట్ పోతే చదువు కోవడానికి ఇన్వటర్ అవస రమని,అందుకు సహకరించాలని ఆమె కోరారు.అనంతరం డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ..గతంలో కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికల పై ఆత్యాచార సంఘటన,కడప గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉన్న ఒక బాలిక కడప రిమ్స్ ఆసుపత్రిలో ఒక బిడ్డకు జన్మనివ్వడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని,ఈ విధమైన విషమ సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని,విద్యార్థుల తల్లిదండ్రులు వస్తే తప్ప బయటికి పంపకూడదని చెప్పారు.విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగాలకు బద్రత ఉండదన్నారు.విద్యార్థులందరూ కూడా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని.. మీరు ప్రతిరోజు చేసే చిన్న ప్రయత్నం పెద్ద విజయానికి దారితీస్తుందని.. అటువంటి అలవాటు ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ అవలంబించుకొని ఎంతో ఉన్నత శిఖరాలు చేరి డాక్టర్లు,ఇంజనీర్స్,కలెక్టర్స్ మరియు తదితర ఉద్యోగులను స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. ఆ పార్టీ యువ నాయకుడు నాగమల్లి కార్జున,ఉపాధ్యాయులు,విద్యార్థు ఉన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యవిద్య దూరం: ఐసా

**మెడికల్ కాలేజీల పిపిపి వ్యతిరేకంగా పులివెందులలో ఐసా 48 గంటల నిరాహార దీక్ష**

**వైద్య విద్యను పిపిపి పేరుతో అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు**

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున**




**తొలి అక్షరం/పులివెందుల నవంబర్ 08:–** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానంలో ప్రైవేట్ చేతులకు అప్పగించడం వైద్య విద్యా రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులివెందుల మినీ సెక్రటేరియట్ ముందు 48 గంటల నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షను ఐసా రాష్ట్ర కార్యదర్శి ఎస్. నాగార్జున పులమాలలు వేసి ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ....ప్రభుత్వ వైద్య కళాశాలలను 66 సంవత్సరాల పాటు పిపిపి విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం. 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వ సొమ్ముతో కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఏంటని ప్రశ్నించారు. పిపిపి వల్ల పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుంది." అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ 'గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.108 రద్దు చేసి ఉచిత వైద్య విద్య అందిస్తాం' అని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని పిపిపి అంటే ప్రైవేటైజేషన్ కాదని చెప్పడం ప్రజలను మోసం చేస్తు వారిని మసిపూసి మభ్యపెట్టే ప్రయత్నమన్నారు. పిపిపి వల్ల వైద్య విద్య పూర్తి వ్యాపారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను చైతన్యం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు వైసిపి నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసా కడప జిల్లా కో–కన్వీనర్ దినేష్, కమిటీ సభ్యులు నరేష్, పులివెందుల నగర నాయకులు తాయిర్, మహేంద్ర, నాగేశ్వరి, శ్యామల, జ్యోతి, జోష్ణ, నాగవేని తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో డప్పు కొడుతున్నారే కానీ... నెల్లికుదురు, రాజుల కొత్త పెల్లి రావిరాల ముంపు మీకు గుర్తు లేదా సార్?" బత్తిని అనిల్

**"ఎన్నికల హామీలు వట్టి మాటలేనా? నియోజకవర్గం పూర్తిగా విస్మరించారా?"- బీఆర్ఎస్ నేత బత్తిని అనిల్**

**రాజుల కొత్తపల్లి చెరువు కట్ట తెగి రావిరాల ఊరు మునిగింది.. వేల ఎకరాల పంట నష్టం ఎమ్మెల్యే నిర్లక్ష్యం పైన ఆగ్రహం**

**"ప్రజల ఓటు శక్తితో గుణపాఠం చెబుతారు" -రాబోయే స్థానిక ఎన్నికలపై బత్తిని అనిల్ హెచ్చరిక**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 8:** నెల్లికుదురు మండల ప్రజల్లో అసంతృప్తి ఉప్పొంగిపోతోంది. ఎమ్మెల్యే మురళి నాయక్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గాలికొట్టినట్టే వదిలేసారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గం పట్ల పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ, హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఈ నిర్లక్ష్య ధోరణిపై ఎర్రబెల్లిగూడెం మాజీ ఎంపీటీసీ, నెల్లికుదురు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత బత్తిని అనిల్ ఘాటు విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన అనిల్, "మురళి నాయక్ సార్! మీరు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన అభివృద్ధి పనుల్లో ఒక్కటి కూడా మొదలు కాలేదు. రోడ్లు, చెరువులు, పాఠశాలలు అన్నీ యథాతథంగానే ఉన్నాయి. ఇప్పుడు మాత్రం జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేస్తూ డప్పు కొడుతున్నారు! నెల్లికుదురు ప్రజలు మీపై నమ్మకం పెట్టుకున్నారు, కానీ మీరు మాత్రం వారిని మరిచిపోయారు" అని మండిపడ్డారు. రాజుల కొత్తపల్లి చెరువు కట్ట తెగిపోయిన ఘటనను, రావిరాల ఊరు మునిగిపోయిన దారుణ దృశ్యాలను గుర్తుచేశారు. "గత సంవత్సరం రాజుల కొత్తపల్లిలో చెరువు కట్ట తెగిపోయి, ఆ నీళ్లు రావిరాల చెరువులోకి చేరి ఆ ఊరు మొత్తం మునిగిపోయింది! రాత్రికిరాత్రే పంటలు, ఆస్తులు, ప్రాణాలు మునిగిపోయాయి. వేల ఎకరాలు నష్టపోయాయి. కానీ ఎమ్మెల్యే ప్రజల ఆవేదన విన్నారా? ఆ కట్ట మరమ్మత్తు గురించి చర్య తీసుకున్నారా?" అంటూ ప్రశ్నించారు.సార్, మీరు ప్రజల సమస్యలు మరిచిపోయారు. ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేస్తూ ప్రదర్శన చేస్తున్నారు. కానీ నెల్లికుదురు, రావిరాల ప్రజల కష్టాలు, నష్టాలు మిమ్మల్ని మరచిపోనివ్వవు!" అని స్పష్టం చేశారు .రాబోయే స్థానిక ఎన్నికలపై సవాలు విసిరిన అనిల్, "మా ఓటు శక్తి మీకు గుణపాఠం చెబుతుంది సార్! ప్రజల సమస్యలు పట్టించుకోకుంటే ఈసారి ఓటుతో చరిత్ర సృష్టిస్తాం. మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రతి గ్రామంలో వివరిస్తూ జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్లను గెలిపించుకోండి చూద్దాం!" అంటూ సవాలు విసిరారు.






# పార్వతి పరమేశ్వర దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**● భక్తి శ్రద్ధలతో షాద్‌నగర్‌లో కార్తిక దీపారాధన వేడుకలు ● వీర్ శివాజీ యూత్ అధ్యక్షుడు జయప్రకాష్**




**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 08:** కార్తిక మాసం సందర్భంగా వీర్ శివాజీ యూత్ అధ్యక్షుడు జయప్రకాష్ (జేపీ) ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్‌లో "పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం" మరియు కార్తీక దీపారాధన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం పండితుల మంత్రోచ్ఛారణల మధ్య దైవిక కళ్యాణం వైభవంగా సాగింది. భక్తులతో నిండిన వేదికలో సాంప్రదాయ రీతిలో పుష్పాలతో, దీపాలతో, భజనలతో కార్యక్రమం కనువిందుగా సాగింది. అనంతరం భక్తులందరూ కలసి కార్తిక దీపారాధన చేశారు. వేదికను పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్తిక దీపాలు వెలిగించడం ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని, కుటుంబ సౌభాగ్యం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.జయప్రకాష్ (జేపీ) మాట్లాడుతూ.. కార్తిక మాసం ఎంతో పవిత్రమైనది. పార్వతి పరమేశ్వర దీవెనలు ప్రజలందరిపై ఉండాలి. ఈ మాసంలో దీపారాధన చేయడం వలన పాపాలు నశించి, సత్ఫలితాలు లభిస్తాయని మన శాస్త్రాలు చెబుతున్నాయి. యువత సమాజంలో సానుకూల





మార్పు తీసుకురావాలంటే ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి. మన సాంస్కృతిక విలువలను కాపాడుకోవడమే మన బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ భక్తులు భజనలు, హారతులు, ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాగింది. ప్రతి ఒక్కరూ దీపాలు వెలిగించి, శివపార్వతులను ఆరాధించారు. ఈ వేడుకలు స్థానికంగా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. యువతలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంచాయి. నిర్వాహకులు భవిష్యత్తులోనూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతో ఐక్యతను చాటుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి చంద్రశేఖర్, నాట్కో శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, శరత్ గౌడ్, సాయికుమార్, కృతుక్ యాదవ్,సాకేత్ రెడ్డి , మనీష్ గౌడ్,ఇంద్ర గౌడ్, సంజయ్, అక్షయ్, వినోద్, భారత్, ప్రశాంత్,పవన్ ,సాయి, ప్రశాంత్, అజయ్ లాల్,పరమేష్,వీర్ శివాజీ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హీలియం బెలూన్ ద్వారా భూ వాతావరణంలోకి శాటిలైట్ ప్రయోగం

**తొలి అక్షరం/ప్రొద్దుటూరు నవంబర్ 08:–** చాపాడు మండలంలోని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు మరోసారి తమ సృజనాత్మకత, ప్రతిభ చాటుకున్నారు. ఏరోలాంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్రాటాక్స్%–%2025 సమీప అంతరిక్ష అన్వేషణ మిషన్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ మిషన్‌లో భాగంగా విద్యార్థులు రూపొందించిన పికో హీలియం బెలూన్ సాటిలైట్ సుమారు 25 నుంచి 35 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగల సామర్థ్యం కలిగి ఉంది.సుమారు 900 గ్రాముల బరువున్న పెలోడ్ లో ఉష్ణోగ్రత, పీడనం, ఆర్ద్రత, యువి కిరణాలు, జీపీఎస్ స్థానం వంటి వాతావరణ వివరాలను నమోదు చేసే ఆధునిక సెన్సర్లు, కెమెరాలు అమర్చారు.ఈ విషయమై కళాశాల కోఆర్డినేటర్ సందీప్ మాట్లాడుతూ ఈ సాటిలైట్ ద్వారా వాతావరణ కాలుష్యం, వర్షపాతం, ఉష్ణోగ్రత మార్పులను రియల్‌టైమ్‌లో మానిటర్ చేయవచ్చన్నారు. జీపీఎస్ ట్రాకర్ సహాయంతో సాటిలైట్ ప్రయాణ మార్గాన్ని గుర్తించి, సేకరించిన డేటాను విశ్లేషించవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో సీబీఐటీ వివిధ విభాగాలకి చెందిన 35 మంది విద్యార్థులు సుమారు 6 నెలలపాటు కృషి చేశారని తెలిపారు. ప్రయోగాన్ని ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి సద్దాఫ్ హుస్సేన్ పర్యవేక్షించగా, విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని, రికార్డు నమోదు ప్రతిపాదనలు పంపుతున్నామని స్పష్టం చేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ వి.జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇస్రో తరహాలో అంతరిక్ష పరిశోధనలో అడుగుపెట్టిన విద్యార్థుల ఈ విజయము సీబీఐటీ గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వి. లోహిత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న వెంకటేశన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రుతి ఆనందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

